క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మండల పరిధిలోని టెంకటి గ్రామానికి చెందిన అంకితకు రూ.36 వేలు, కోళపల్లికి చెందిన విజయకు రూ.40 వేలు, రుక్కమ్మకు రూ.56 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో నాయకులు కోణం అంజయ్య, గణేశ్, ఉపసర్పంచ్‌లు రోమాల మాణిక్యం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



వాహనదారులకు డ్రంక్‌న్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న పోలీసులు

పెద్దశంకరంపేట(మెదక్): మద్యం సేవించి వాహనాలను నడపొద్దని పేట పోలీసులు, కేఎన్ఆర్ పెద్దశంకరంపేట ప్రాజెక్ట్ నిర్వాహణ ఆధ్వర్యంలో వాహనదారులకు కోళపల్లి గ్రామ టోల్‌ప్లాజా వద్ద 161వ జాతీయ ప్రధాన రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రక్కులు, భారీ వాహనాలు వెనక నుంచి వచ్చే వాహనాలను గుర్తించేందుకు వీలుగా వాహనాల వెనక రెట్రో రెఫ్లెక్టివ్ రేడియంను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందులో పోలీసులు, రహదారి సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను కాపాడాలని వినతి

టేక్మాల్(మెదక్): టేక్మాల్‌లో కబ్జాకు గురవుతున్న వక్ఫ్ భూములను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మొహమ్మద్ సమి ఉల్లాహ్ ఖాన్‌కు హైదరాబాద్‌లో కలిసి శుక్రవారం వినతిపత్రం అందించినట్లు టేక్మాల్ వక్ఫ్ భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఎంఏ సలీమ్ తెలిపారు. టేక్మాల్ వక్ఫ్ భూమి సర్వే నంబర్ 1942, 1944, 1945, 1947, 1948, 1949 ల్లో అక్రమంగా వేసిన వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కమిటీ ద్వారా వక్ఫ్ ట్రిబినల్ నందు వేసిన కేసు గురించి వివరించినట్లు తెలిపారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎంఏ ముఖ్తర్, కమిటీ సభ్యులు జావీద్ అలీ, శౌకత్, కిఫాయత్, ఎంఏ అజీజ్, తస్లీమ్, ఫారూక్ అజీజ్, ఫెరోజ్, మూర్తుజా తౌసిక్, గులాం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సమావేశంలో టెలికాం బోర్డు మెంబర్

చేగుంట(తూప్రాన్): టెలికాం బోర్డుమెంబర్ సత్యనారాయణ శుక్రవారం మెదక్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయ సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సిగ్నల్‌కు సంబంధించిన సమస్యపై అధికారులకు వివరించినట్లు సత్యనారాయణ పేర్కొన్నారు. చేగుంట టెలిఫోన్ ఎక్స్చేంజ్‌లో సిగ్నల్ సక్రమంగా రాక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు సమస్యను పరిష్కరించాలని ఎస్‌డీఈ శ్రీనివాస్, జేఈ స్వామి, టీటీ రామకిష్టయ్యలకు వివరించామన్నారు.

క్రీడల్లో రాణించాలి

మర్కూక్(గజ్వేల్): గ్రామీణ క్రీడాకారులు ఆటల్లో రాణించి ప్రతిభ చాటాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దామరకుంట గ్రామంలో ఏకలవ్య కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించారు. కబడ్డీ అసోసియేషన్ అనుబంధంతో దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఏకలవ్య క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి, కార్యదర్శి నరేంద్రబాబు, రమేష్, మహేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

'దుబ్బాకను ఆదర్శంగా తీర్చి దిద్దుతా'

దుబ్బాక: అభివృద్ధిలో దుబ్బాకను ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలో కోనాయిపల్లి, దీపాయంపల్లి, గొడుగు పల్లి, లింగాయపల్లి, అప్పాయిపల్లి, సూరంపల్లి, ముత్యంపేట, లింగరాజుపల్లిలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' పకడ్బందీగా చేపట్టాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ చెప్పారు. ఆయన శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు, మెప్మా, ఇతర శాఖల సిబ్బందితో కంటి వెలుగుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 30 నుంచి మే 9 వరకు పట్టణంలో చేపడుతామని చెప్పారు. వార్డుల వారీగా కళ్ల పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, పట్టణంలోని ప్రతీ ఒక్కరు కంటి పరీక్ష చేయించుకునేలా కార్యక్రమం చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం అమలుకు కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమం కరపత్రాలు కమిషనర్ కౌన్సిలర్లు ఆవిష్కరించారు.

చిన్నశంకరంపేట(మెదక్): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమానికి ప్రతీ ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి కోరారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండల పరిషత్‌లో అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి కంటి చూపు బాగుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ పట్లోరి మాధవిరాజ్ మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలని



కొల్చారం(నర్సాపూర్): మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మంజుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన కంటి వెలుగు అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసేలా పథకాలను ప్రవేశపెట్టడం ప్రతి ఒక్కరూ హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సదస్సులో జెడ్పీటీసీ మేఘమాల, ఎంపీడీఓ ప్రవీణ్, తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, కొల్చారం పీహెచ్‌సీ వైద్యాధికారి రమేశ్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): కంటి వెలుగు శిబిరాలను విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యురాలు సాయిసౌమ్య, కొంతన్‌పల్లి సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కొంతన్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



చిన్నశంకరంపేట(మెదక్): మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజల కంటి సమస్యలను తీర్చేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు వైద్యశిబిరాలను విజయవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రతీ ఒక్కరికి వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందత్వాన్ని నివారించేందుకు కృషి చేస్తుందన్నారు. అన్ని గ్రామాల్లో కంటివెలుగు వైద్యశిబిరం ఏర్పాటు చేసి చికిత్సలు చేస్తారని అవసరం ఉన్నవారికి నాణ్యమైన కంటి అద్దాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దలావత్ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, ఎంపీడీఓ భారతి, తహసీల్దార్ కమలాద్రి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, జిల్లా, మండల కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మహ్మద్ హైమద్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



నర్సాపూర్: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



శివ్వంపేట(నర్సాపూర్): కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్రీడలతోనే మానసికోల్లాసం

విజేతలకు బహుమతుల పంపిణీ



క్రీడాకారులకు బహుమతిని అందిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

రేగోడ్(మెదక్): క్రీడలతోనే మానసికోల్లాసమని ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. జాతీయ యువ జన క్రీడోత్సవాల్లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన వాలీబాల్, షటిల్, చెస్ టోర్నమెంట్‌లో ఆడి గెలిచిన విజేతలకు శుక్రవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని ఆకాంక్షించారు. ఉక్కు లాంటి యువత దేశానికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతీ క్రీడా పోటీల్లో యువత పాల్గొని తమ ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఆర్.ఇటిక్యాల సర్పంచ్ రమేశ్, ఏఈ సత్యనారాయణగౌడ్, పోచారం సర్పంచ్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట గ్రామ పంచాయతీ సిబ్బందికి శుక్రవారం సర్పంచ్ శ్రీనివాస్ నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు

డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

తూప్రాన్: జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిబిరాన్ని ఎస్ఐ సురేశ్‌కుమార్ ప్రారంభించారు. రహదారిపై వెళ్తున్న ద్విచక్ర, లారీలు, ట్రాక్కుల డ్రైవర్లకు సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేశ్ కుమార్ మాట్లాడుతూ.. వాహనదారుల కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. కనుక ప్రతీ వాహనదారుడు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జీఎమ్మార్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ.. అవగాహన లోపం కారణంగా చాలా మంది డ్రైవర్లు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవడం విస్మరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేశ్ కుమార్, పోలీస్ సిబ్బంది, జీఎమ్మార్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, నారాయణ, పుష్పగిరి కంటి ఆస్పత్రి కోఆర్డినేటర్ వేణు ప్రసాద్, సిబ్బంది, ఫౌండేషన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, వాహనదారులు పాల్గొన్నారు.



వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎస్ఐ సురేశ్‌కుమార్

బీహార్ యువకులతో వరి నాట్లు



నాట్లు వేస్తున్న బీహార్ కూలీలు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతన్నలు యాసంగి వరి నాట్ల సాగులో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతన్నలు పొలం పనుల్లో బీజీ అయ్యారు. దీంతో రైతులకు కూలీల డిమాండ్ పెరిగింది. దీంతో రైతన్నలకు కూలీల కొరత ఏర్పడింది. ఈ తరుణంలో అన్నదాతకు యూపీ, బీహార్, హర్యానా, కూలీలు వరంగా నిలిచారు. గ్రామ మహిళా కూలీలకు ఎకరానికి రూ. 7000 నుంచి 8000 తీసుకుంటే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన యూపీ బీహార్ మగ కూలీలు ఎకరానికి రూ.5,000 తీసుకొని వరి నాట్లు వేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీల కొరతతో తీవ్ర ఇబ్బందుల గురవుతున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన బీహార్, యూపీ, హర్యానా కూలీలతో వరి నాట్లు సులబంగా, అలాగే దిగుబడి ఎక్కువ వచ్చే వరుస క్రమంలో వేస్తున్నారు. ఈ విధంగా కూలీలు వరుస క్రమంలో వేయడంతో వరికి గాలి మంచి తగలంతో పంట తెగులు సోకకుండా ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పప్పుల కిష్టారెడ్డి, పప్పుల శ్రీధర్ రెడ్డి, నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా గాలి పటాల పంపిణీ



గాలి పటాలు అందిస్తున్న వెంకటస్వామి

తూప్రాన్: సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణంలోని సాయిబాబా మందిరంలో హైకోర్టు న్యాయవాది, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం డైరెక్టర్ డాక్టర్ ఏ.వెంకటస్వామి యువతకు, పిల్లలకు గాలి పటాలు, మంజాలు, దారాలు, చరకలు సుమారు 500 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన పండగల్లో మనకు తెలియని గొప్ప సైన్స్ ఉందన్నారు. ప్రతీ ఒక్కరు పండుగను సుఖ సంతోషలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం సాయిబాబా మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ సంవత్సరం తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మల్లేశ్ యాదవ్, నాయకులు ప్రశాంత్ కుమార్, శ్రీరాం , సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



సతీశ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీశ్‌ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు. ఇటీవల రాయిలాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరగడంతో సతీశ్ గాయపడ్డాడు. దీంతో ఎమ్మెల్యే అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాచరేలే మన్సూర్, వెంకట్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కల్యాణం.. వైభవోపేతం

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వేంకటేశ్వర ఆలయంలో ధర్మకర్త కిషన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గోదాదేవి రంగనాథ కల్యాణం నిర్వహించారు. సర్పంచ్ రాములు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలో చిన్నగొట్టిముక్ల గ్రామంలో శుక్రవారం గోదా దేవి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవాదత్తశర్మ, దేవిశ్రీశర్మ తదితరులు ఉన్నారు.

నేడు వెల్మకన్నలో గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 14న మండలంలోని వెల్మకన్న లోని శ్రీరాయ గిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి రంగనాయకస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు మలిపెద్ది శ్రీనివాస్, గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ కాజీపేట రాజేందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్ గుప్తా తెలిపారు. ఉదయం 11.10 గంటలను ఆలయంలో కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. ఉత్సవాల కోసం ఏర్పాటు పూర్తి చేశామని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరారు.



చేగుంట(తూప్రాన్): ఇబ్రహీంపూర్‌లో గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం చేస్తున్న అర్చకులు

క్రీడల్లో గెలుపోటములు సహజం

- రంగంపేటలో క్రికెట్ పోటీలు ప్రారంభం
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం(నర్సాపూర్): క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ విజేతలుగానే భావించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రంగంపేటలోని పాఠశాల క్రీడా మైదానంలో గ్రామస్థాయి క్రికెట్ లీగ్–2 పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంగంపేటలో క్రీడా మైదాన నిర్మాణానికి అవసరమైన రూ.2 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా భవన నిర్మాణం చేపడతామన్నారు. ఈ క్రికెట్ క్రీడా పోటీల నిర్వహణ కోసం రూ.50 వేలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి సుజాత, ఎంపీటీసీ మాధవి, ఎంపీపీ, జెడ్పీటీసీ మంజుల, మేఘమాల, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్ సురేశ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్‌గుప్తా, నాయకులు సంతోశ్ కుమార్, వీపీ మల్లేశం, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ దుప్పట్ల పంపిణీ

మెదక్ మున్సిపాలిటీ: బైతుల్ మాల్ కమిటీ స్వచ్ఛంద సంస్థ మెదక్ ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. రోడ్డుపై నిద్రిస్తున్న అనాథాలకు, మాతా శిశు ఆస్పత్రిలో తీవ్రచలిలో బయట నిద్రిస్తున్న పేషంట్ల బంధువులను కూడా దుప్పట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆబిత్ అలీ శుత్తారి, గఫార్ అహ్మద్, మొహమ్మద్ రియాజ్ ఉద్దీన్, షఫీ హుద్దీన్, మహమ్మద్ అబ్దుల్ రజాక్, మొహమ్మద్ రఫీ ఖాన్ పాల్గొన్నారు.

◆ వెదసాగుతో అధిక లాభాలు

మర్కూక్(గజ్వేల్): వెదసాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఏఓ నాగేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మర్కూక్ గ్రామంలో వెదసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వెదసాగులో వరి పంట నాటేస్తే పెట్టుబడి తక్కువ కావడమే కాకుండా దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రజినీకాంత్, విష్ణు, రైతులు పాల్గొన్నారు.

◆ చైనా మాంజాను వాడొద్దు

దుబ్బాక: సంక్రాంతి పండగ సందర్భంగా పతంగులతో పాటు పక్షులను ఎగరనిద్దామని, చైనా మాంజాను నిషేదిద్దామని ఎస్ఐ మహేందర్ అన్నారు. మండల ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు గాలి పటాలు ఎగురవేసే టప్పుడు పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని, చైనా మాంజాను నిషేధించాలని కోరారు.

◆ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోవద్దు

గజ్వేల్‌రూరల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకుండా భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ షేక్ షహనాజ్‌సమీర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంభించారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



టేక్మాల్(మెదక్): విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు



రామాయంపేట(మెదక్): విజేతకు బహుమతి అందిస్తున్న దృశ్యం



తూప్రాన్: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రమైన టేక్మాల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. విజేతలకు ఎంపీపీ చింతా స్వప్నరవి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్పలు నిర్ణేతలుగా వ్యవహరించి, విజేతలను ఎంపిక చేశారు. ప్రథమ బహుమతి గోవింద్ లావణ్య, రెండో బహుమతిని సుబేదార్ నిఖిత, జ్యోతిలు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ముగ్గుల పోటీలు నిర్వహించిన సర్పంచ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షురాలు పట్లోల్ల మల్లిక, మాజీ ఎంపీటీసీ సిద్ధయ్య, ఐకేపీ నాయకురాలు కల్పన, నాయకులు బొట్లసత్యం, సలివొద్దీన్, విష్ణు, సాయిలు, గణేశ్, బాలు, శివ, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించినట్లు డివిజన్ కార్యదర్శి కార్తిక్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ సమాజ మార్పు కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిత్యం పోరాటాలే కాకుండా, విద్యార్థుల్లో చైతన్యం తేవడం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ ముగ్గుల పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

రామాయంపేట(మెదక్): దుర్గావాహిణీ, మాతృశక్తి ఆధ్వర్యంలో పట్టణంలోని రెడ్డి కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మాతృశక్తి జిల్లా సంయోజిక్ గోపిశెట్టి అనంత, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా సంఘటన కార్యదర్శి మల్లేశం, ఇతర ప్రతినిధులు ఎర్ర ముత్యాలు, ఏలూరి రవీందర్, పడకంటి సంగమేశ్వర్, భీర నర్సింలు, ఎర్రం ప్రశాంత్, రోహిత్, ఫణీంద్ర, నాగచరణ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నర్సాపూర్: బీజేపీ చేరికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో పలువురు బీజేపీలో చేరారని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ చెప్పారు. శామీర్‌పేటలో ఈటల సమక్షంలో యువకులు బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీలో చేరారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనతో పాటు మండలంలోని చిప్పల్‌తుర్తి గ్రామానికి చెందిన సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో చెప్పల్‌తుర్తి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు కుమ్మరి భిక్షపతి, పెద్ద సురేశ్, ముదిరాజ్ సంఘం నాయకులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్‌గౌడ్, యాదగిరి, సాయిలు, ధన్‌సింగ్, సురేశ్‌గౌడ్‌లు తమ పార్టీలో చేరారని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారని మురళీయాదవ్ చెప్పారు. పార్టీలో చేరిన నాయకులు, యువకులకు ఈటల రాజేందర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని ఆయన చెప్పారు.



ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, యువకులు, నాయకులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పాపన్నపేట (మెదక్): మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం 1999 – 2000 విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 22 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాడు బోధించిన గురువులు మల్లికార్జునశర్మ, అరుందరాయ్, మహిపాల్‌రెడ్డి, అశోక్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవి, అరుణ్, నవీన్, దుర్గయ్య, సాయిలు, జమీర్, వీరేశం, నరేందర్, అపర్ణ, శ్రీలక్ష్మి, శంకరమ్మ పాల్గొన్నారు.